సాక్షి నంద్యాల

బుధవారం ၊ 13 ၊ మార్చి ၊ 2024



కేసీ కాల్వకు నీటి విడుదల

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్ నుంచి కర్నూలు ప్రజల తాగు నీటి అవసరాల కోసం కేసీ కాల్వకు సోమవారం 81 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు డ్యాం అధికారులు తెలిపారు.



పావనం.. పట్టాభిషేకం

మంత్రాలయం రాఘవేంద్రస్వామి పాదుకల పట్టాభిషేకం వైభవంగా సాగింది. మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు బంగారు సింహాసనంపై పాదుకలను కొలువుంచి అభిషేకం చేపట్టారు. -2లో▸

ఉష్ణోగ్రత

కనిష్టం	27.0
గరిష్టం	40.6

	ఇఫ్తార్	సహెర్
కర్నూలు	సా॥ 6:31	ఉ॥ 5:03
ఆదోని	సా॥ 6:34	ఉ॥ 5:06
నంద్యాల	సా॥ 6:31	ఉ॥ 5:00
ఆత్మకూరు	సా॥ 6:29	ఉ॥ 5:01
బనగానపల్లె	సా॥ 6:32	ఉ॥ 5:01

రంజాన్ వేళలు

హదీస్ వెలుగు :

పవిత్ర రంజాన్ మాసం నేర్పిన ఆధ్యాత్మికత, ఓర్పు, సహనం, దానధర్మాలు, ఆకలి దప్పికల నియంత్రణ పాఠాల స్ఫూర్తిని ఇతర నెలల్లోనూ కొనసాగించండి - పవిత్ర ఖురాన్

వైద్య సేవలు ‘పల్లె’వించేలా!

కార్పొరేట్‌కు దీటుగా..



చిత్రంలో కనిపిస్తున్నది ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల. గతంలో సిబ్బంది కొరతతో సేవలు సరిగా అందేవి కావు. ప్రస్తుతం జగనన్న పాలనలో 30 పడకల వైద్యశాలగా తీర్చిదిద్దారు. ఇప్పుడు ఆరుగురు వైద్యులు, ఎనిమిది మంది స్టాఫ్ నర్సులు, ఐదుగురు ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నారు. గర్భిణులకు స్కానింగ్ కూడా చేస్తున్నారు. ఇప్పటికే 40 మంది గర్భిణులకు సిజేరియన్లు కూడా చేశారు. నవజాత శిశువులకు వైద్య పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలోనే ఎక్స్‌రే మిషన్ కూడా రాబోతుంది.

ఓపీ సంఖ్య పెరిగింది..



పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు సేవలు అందుతున్నాయి. నాడు–నేడు కింద ఆసుపత్రి రూపురేఖలు మారాయి. గతంలో రోజుకు ఓపీ 35 మంది రోగులకు మాత్రమే వైద్య సేవలు అందించేవారు. ప్రస్తుతం 80 మందికి పైగా వైద్య సేవలు పొందుతున్నారు. గతంలో ప్రసవాల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఇప్పుడు రోజురోజుకు పెరుగుతోంది. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటంతో గ్రామీణ ప్రజలకు వరంగా మారింది. దాదాపు 40 రకాల మందులు అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం నాడు–నేడు కింద అదనంగా మూడు గదుల నిర్మాణం జరుగుతోంది.

“ డాక్టర్లు బాగా చూస్తున్నారు



ఆత్మకూరు ఆసుపత్రిలో రోగులను బాగా చూస్తున్నారు. డాక్టర్లు అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు. జ్వరం వచ్చిందంటే లక్షణాలను బట్టి మలేరియా, డెంగీ, టైఫాయిడ్ టెస్టులు చేస్తున్నారు. ఇతర వ్యాధులకు ఇక్కడే నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఒకప్పుడు ఏదైనా పరీక్షలు చేయించుకోవాలంటే కర్నూలు, నంద్యాల పెద్దాస్పత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేదు. ప్రభుత్వాస్పత్రి వైద్యులు అందిస్తున్న సేవలపై ప్రజలకు నమ్మకం కలిగింది.

– మేరమ్మ, వీరాపురం, కొత్తపల్లి మండలం

రోజుకు 350 మందికి వైద్య సేవలు



ప్రస్తుతం నూతన భవనంలో వైద్య సేవలు ప్రారంభించాం. గతంలో ఒక రోజుకు 90లోపు ఓపీ ఉండేది. ప్రస్తుతం 350 వరకు ఓపీ పెరిగింది. ఏడుగురు డాక్టర్లు సేవలు అందిస్తున్నారు. జనరల్ మెడిషన్, జనరల్ సర్జన్, గైనకాలజిస్ట్, మత్తు డాక్టర్, మరో ముగ్గురు వైద్యులు నిరంతరం అందుబాటులో ఉంటారు. స్టాఫ్ నర్సులు ఏడుగురు, ఇద్దరు ఫార్మసిస్టులు, ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లు, జీడీఏలు ఆరుగురు ఉన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు త్వరలోనే ప్రారంభిస్తాం.

– డాక్టర్ రాంబాబు, నందికొట్కూరు పీహెచ్‌సీ

- ప్రతి పీహెచ్‌సీలోనూ 14 మంది సిబ్బంది ఉండేలా చర్యలు
- ఐపీహెచ్ నియమావళి ప్రకారం ఉద్యోగుల సర్దుబాటు
- జిల్లా వ్యాప్తంగా 52 పీహెచ్‌సీల్లో 728 మంది ఉద్యోగులు
- రోగులకు అందుబాటులోకి మెరుగైన వైద్య సేవలు





నందికొట్కూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం కోసం క్యూలో నిలబడిన రోగులు, పీహెచ్‌సీలో మందులు ఇస్తున్న ఫార్మాసిస్ట్

నందికొట్కూరు: వామ్మో.. సర్కారు దావఖానాకా.. అన్న వాళ్లే ఇప్పుడు.. ప్రభుత్వ ఆసుపత్రికి పోదాం పదా.. అనేలా రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రులను తీర్చిదిద్దింది. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. నాడు – నేడుతో ఆసుపత్రి భవనాలను సరికొత్తగా మార్చు చేయడం,ఆధునిక వసతులు కల్పించడం, పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించడం, మందులు, పరికరాల సమకూర్చి పీహెస్‌సీలకు జీవం పోశారు. 2019కు ముందు సిబ్బంది కొరత, వసతుల లేమితో కునారిల్లిన ప్రాథమిక వైద్యశాలలు జిల్లాలో ప్రస్తుతం రోగుల సేవలో తరిస్తున్నాయి. తాజాగా ప్రజలకు నాణ్యతలో కూడా వైద్య సేవలు అందజేయడమే లక్ష్యంగా అన్ని చోట్ల అన్ని విభాగాల సిబ్బంది ఉండేలా రేషనలైజేషన్‌కు శ్రీకారం చుట్టింది. అన్ని పీహెచ్‌సీల్లో ఒకే సంఖ్యలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంది. గతంలో పీహెచ్‌సీలలో ఒక్కో విధంగా సిబ్బంది ఉండేవారు. కేటాయించిన సంఖ్యలో సిబ్బంది ఎక్కడా కనిపించేవారు కాదు. రోగుల రద్దీ ఉన్న పీహెచ్‌సీల్లో సైతం ఐదారుగురు మాత్రమే కనిపించేవారు. దీంతో అత్యవసర సమయంలో రోగులకు వైద్య సేవలు అందక ప్రాణాలు పోయిన ఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఐపీహెచ్ (ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్) ప్రకారం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి పీహెచ్‌సీలో 14 మంది సిబ్బంది విధులు నిర్వర్తించేలా చర్యలు చేపట్టింది. అన్ని విభాగాల సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుంది. ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు, ముగ్గురు స్టాఫ్‌నర్సులు, ఫార్మాసిస్టు, సీనియర్ అసిస్టెంట్ లేదా, జూనియర్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, ఇద్దరు హెల్త్ సూపర్‌వైజర్లు, సీహెచ్‌హో, ఎంపీహెచ్‌ఈహో, హెల్త్‌ఎడ్యుకేటర్, పీహెచ్‌ఎన్, ఎఫ్ ఎన్‌హో, ఎంఎన్‌హో, లాస్ట్ గ్రేడ్ సర్వీస్(ఎల్‌జీఎస్) ఉండేలా చర్యలు చేపట్టింది. జిల్లాలో కొత్తవాటితో కలిపి 52 పీహెచ్‌సీలు ఉన్నాయి. ఈ పీహెచ్‌సీల పరిధిలో 728 మంది సిబ్బంది అందుబాటులోకి వచ్చారు. ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 7,800 మంది రోగులకు వైద్య చికిత్సలు అందుతున్నాయి. సిబ్బంది నియమాకంతో పీహెచ్‌సీల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో కేవలం ప్రాథమిక చికిత్సకే పరిమితమైన ఈ ఆసుపత్రుల్లో గైనకాలజిస్టుల నియమాకంతో ప్రస్తుతం ప్రసవాలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో కొన్ని పీహెచ్‌సీల్లో సిజేరియన్లు జరుగుతుండటంతో గ్రామీణ గర్భిణులు పీహెచ్‌సీలకు వెళ్తున్నారు. అలాగే డాక్టర్లు అందుబాటులో ఉండటంతో రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సేవలు అంది ప్రాణప్రాయం నుంచి బయటపడుతున్నారు.

ప్రతి పీహెచ్‌సీలో సైనింగ్ బోర్డులు

రేషనలైజేషన్ చేసిన తరువాత పీహెచ్‌సీకి కేటాయించిన 14 మంది సిబ్బంది వివరాలతో కూడిన సైనింగ్‌బోర్డులు ఏర్పాటు చేయాలని పీహెచ్‌సీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. సిబ్బంది క్యాడర్, పేరుతో కూడిన వివరాలు బోర్డులో ఉంటాయి. ప్రతి పీహెచ్‌సీలో ఈ విధంగా కనిపించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా వైద్యాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

అన్ని పోస్టులు భర్తీ



జిల్లా స్థాయిలో 52 పీహెచ్‌సీలలో సిబ్బందిని క్రమబద్ధీకరించడం జరిగింది. స్పెషలిస్టులతో వైద్యం అందించడం జరుగుతుంది. రీజనల్ స్థాయిలో బదిలీల కార్యక్రమం పూర్తయింది. ఎక్కడా ఖాళీలు లేకుండా అన్ని పోస్టులు ప్రభుత్వం భర్తీ చేసింది. పూర్తిస్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉన్నారు. ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేశాం. 63 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, 172 రకాల మందులు ఇస్తున్నాం. ఆయా సెంటర్లలో స్కానింగ్ మెషిన్‌లు ఏర్పాటు చేశాం.

– వెంకటరమణ డీఎంహెచ్‌ఓ, నంద్యాల జిల్లా

న్యూస్‌రీల్

మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



మాట్లాడుతున్న ఆర్‌ఎం రజియా సుల్తానా

నంద్యాల టౌన్: మహిళలు వారు ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక నంద్యాల ఆర్టీసీ డిపోలో జిల్లాలోని ఆర్టీసీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగినులకు నగదు ప్రోత్సాహకాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి పెద్ద సంస్థ అయిన ఆర్టీసీలో పురుషులతో సమానంగా మహిళలు విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన కోవెలకుంట్ల డిపో హెడ్ క్లర్క్ ఉమా మహేశ్వరి, ఆత్మకూరు డిపో నుంచి కండెక్టర్లు మర్తుజాబీ, సుబ్బలక్ష్మీ, నంద్యాల డిపోకు చెందిన లక్షమ్మ, బనగానపల్లి డిపోకు చెందిన సుమలతలకు ప్రశంశా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో మధుమణి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ నాగమణి, ప్రొఫెసర్ లలిత సరస్వతి నంద్యాల అసిస్టెంట్ మేనేజరు మద్దిలేటి నాయుడు, స్టేషన్ మేనేజరు తిమ్మయ్య, అసిస్టెంట్ మేనేజర్ విజయ కుమార్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఈ-క్రాప్ బుకింగ్

కర్నూలు(అగ్రికల్చర్): రబీ సీజన్‌కు సంబంధించి ఈ–క్రాప్ బుకింగ్ ప్రక్రియ ముగిసింది. సామాజిక తనిఖీల్లో వచ్చిన అభ్యంతరాలను ఆయా మండల వ్యవసాయ అధికారులు, వీఏఏలు పరిష్కరించారు. సోషల్ ఆడిట్ పూర్తి కావడంతో పంటల నమోదు తుది జాబితాలను ఆర్‌బీకే వారీగా ప్రకటించడానికి వ్యవసాయ యంత్రాంగం చర్యలు చేపట్టింది. తుది జాబితాలను వ్యవసాయ శాఖ కేంద్ర ప్రభుత్వానికి, వైఎస్సార్ ఉచిత పంటల బీమాను అమలు చేస్తున్న బీమా కంపెనీలకు ఇవ్వనున్నారు. రబీలో సాధారణ సాగు 2,56,364 ఎకరాలు ఉండగా.. 2,33,401 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈ–క్రాప్‌లో 2,33,270 ఎకరాల్లో సాగు చేసిన పంటలను నమోదు చేశారు. అయితే 69,837 మంది రైతులు 2,22,546 ఎకరాల్లో సాగు చేసిన పంటలను ధ్రువీకరిస్తూ ఈ–కేవైసీ చేశారు. ఈ ప్రక్రియ 95.45 శాతం పూర్తయింది. ఈ–కేవైసీ చేసిన పంటలే ప్రామాణికం కానున్నాయి.

మల్లన్న హుండీ ఆదాయం రూ.5.16 కోట్లు



కానుకలను లెక్కిస్తున్న అధికారులు, సిబ్బంది

శ్రీశైలంటెంపుల్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల మల్లన్న హుండీ ఆదాయం రూ.5.16 కోట్లు లభించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు తెలిపారు. మంగళవారం ఉభయ దేవాలయాలలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. ఉభయ దేవాలయాలలో హుండీ ద్వారా రూ. 5,08,66,006, అన్నప్రసాద వితరణ ద్వారా రూ.8,18,411 లభించాయి. హుండీ ఆదాయం గత 13 రోజులలో భక్తులు సమర్పించారు. కాగా అన్నదానం హుండీ ద్వారా లభించిన రాబడి డిసెంబరు 13వ తేదీ నుంచి మార్చి 11వ తేదీ వరకు భక్తులు సమర్పించారు. నగదుతో పాటు హుండీలో బంగారం 122.400 గ్రాములు, వెండి 5.900 కిలో గ్రాములు లభించాయి. అలాగే విదేశీ కరెన్సీ యూ ఎస్‌ఏ–240 డాలర్లు, సింగపూర్ డాలర్లు – 25, మలేషియా రింగిట్స్– 2, ఆస్ట్రేలియా డాలర్లు – 30, యుకే పౌండ్లు–30, యుఏఈ దిర్హమ్స్ – 20 మొదలైన విదేశీ కరెన్సీ కూడా లభించాయి. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డీఈవో ఆర్.రమణమ్మ, శివసేవకులు పాల్గొన్నారు.

కర్నూలు నగర మేయర్‌గా సిట్రా సత్యనారాయణమ్మ

కర్నూలు (టౌన్): కర్నూలు నగర మేయర్ పదవి సిట్రా సత్యనారాయణమ్మను వరించింది. మంగళవారం రాత్రి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం అధికారికంగా ఆమె పేరును ఖరారు చేస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఎంఏ బీఎల్ పూర్తి చేసిన సత్యనారాయణమ్మ కర్నూలు 25వ వార్డు కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1995లో నిర్వహించిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమె కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కార్పొరేటర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత మేయర్ బీవై రామయ్యను ఇటీవల కర్నూలు పార్లమెంటు సమన్వయకర్తగా నియమించడంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా కార్పొరేటర్‌ను మేయర్‌గా పార్టీ అధిష్టానం ప్రకటించింది.

మహాశివరాత్రి ఆదాయం రూ. 58.28 లక్షలు

మహానంది: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానంది క్షేత్రానికి ఆరు రోజులకు రూ. 58,28,276 ఆదాయం లభించినట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. దేవస్థానం కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది రూ. 55,41,077 వచ్చిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ. 2,86,199 ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆర్జితసేవల టికెట్ల విక్రయాల ద్వారా గత ఏడాది రూ. 18,72,622 రాగా ఈ ఏడాది రూ. 24,19,402 వచ్చినట్లు చెప్పారు. లడ్డూ ప్రసాదాల ద్వారా గత ఏడాది రూ. 21,65,175 రాగా ఈ ఏడాది రూ. 19,07,715 వచ్చిందన్నారు. తాత్కాలిక దుకాణాల ద్వారా గత ఉత్సవాలకు రూ. 9,44,650 రాగా ప్రస్తుత ఏడాది రూ.12,36,750 వచ్చినట్లు చెప్పారు. అందరి సహకారంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యాయన్నారు. రానున్న ఉగాది ఉత్సవాలకు కర్ణాటక భక్తులు లక్షలాది సంఖ్యలో తరలివస్తారని, అందుకు తగిన ఏర్పాట్లు చేపడతామన్నారు. సమావేశంలో మహానంది దేవస్థానం వేదపండితులు చెండూరి రవిశంకర అవధాని, ఏఈఓలు ఎర్రమల మధు, ఓంకారం వెంకటేశ్వరుడు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



సభా స్థలంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి



హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

- జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

నంద్యాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 14వ తేదీన బనగానపల్లెలో ఈబీసీ నేస్తం పథకం నిధులు విడుదల నేపథ్యంలో నిర్వహించే పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ ప్రవీణ్ కుమార్, డీఆర్‌ఓ పద్మజ, అన్ని శాఖల జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులకు అప్పగించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హెలిపాడ్ నుంచి సభా వేదిక వరకు పారి శుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టడంతో పాటు దా రికి అడ్డంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. హెలిపాడ్ వద్ద ప్రొటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సభా ప్రాంగణం వద్ద నిరంతరం విద్యుత్ సరఫరాకు మూడు జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. హెలిపాడ్, సభ ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్‌డీఓలు మ ల్లికార్జున రెడ్డి, మహేశ్వర రెడ్డి, మిరియాల దాసు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, ఆర్‌టీఓ శివారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మనోహర్ పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

బనగానపల్లె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బనగానపల్లె పర్యటన ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి పరిశీలించారు. ఈబీసీ నేస్తం నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14వ తేదీన బనగానపల్లెలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లను వారు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాహనాల మళ్లింపునకు ప్రత్యామ్నాయం చూడాలని స్థానిక పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. సభకు వచ్చే వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. హెలిపాడ్, సభ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరిశీలించారు. ఆర్‌అండ్ ఎస్‌ఈ శ్రీధర్‌రెడ్డి సంబంధింత అధికారులతో చర్చించారు.

జెండా పండుగ.. మది నిండుగ

- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు
- ఊరూరా జెండావిష్కరణలు, కేక్ కటింగ్‌లు



నంద్యాలలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీ పోచా, మాజీ మంత్రి శిల్పా, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

నంద్యాల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఊరూరా పార్టీ శ్రేణులు జెండాను ఎగురవేసి, కేక్‌లు కట్ చేశారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్సార్‌కు నివాళులర్పించారు. ఆయా చోట్ల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. జగనన్న పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నారన్నారు. నంద్యాల పట్టణంలో ఎమ్మెల్యే శిల్పా స్వగృహంలో వేడుకల్లో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని శ్రీనివాసనగర్, చామకాల్వ, సాయిబాబానగర్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసే నాయకులు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి న్యాయం చేస్తారన్నారు. వైఎస్సార్‌పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు, నాయకుల కృషి ఎంతో ఉందన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీ పార్టీని మళ్లీ గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో నంద్యాల జిల్లాలో క్లీన్‌స్వీప్ చేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్లు దాల్‌మిల్ అమీర్, సాయిరాంరెడ్డి, సలాముల్లా, వైఎస్సార్‌సీపీ క్లస్టర్ అధ్యక్షులు జాకీర్‌హుసేన్, పున్నా శేషయ్య, పడకండ్ల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

☛ డోన్‌లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి స్వగృహంలోరాష్ట్ర మీట్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీరాములు, మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డేనని వారు అన్నారు.

☛ నందికొట్కూరు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సుధీర్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, రాజకీయం చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేశారన్నారు.

☛ శ్రీశైలం నియోజకవర్గంలో బండిఆత్మకూరులోని పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డేనని, ప్రతిపక్ష పార్టీలు, అన్ని ఏకమైనా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయఢంకా మోగించడం ఖాయమన్నారు.

☛ ఆళ్లగడ్డ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భూమా కిశోర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎంపీపీ రాఘవేంద్రారెడ్డి, సింగం వెంకటేశ్వరురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

☛ బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల కేంద్రంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ స్థాపించి 14 సంవత్సరాల్లో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేశారన్నారు.

☛ పాణ్యం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, పాణ్యం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు పీపీ నాగిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. అనంతరం బస్టాండ్ ఏరియాలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జిల్లాలో అన్ని సీట్లను మళ్లీ వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్ చేస్తుందన్నారు.

రేపు కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సీఎం వైఎస్ జగన్ పర్యటన

- బనగానపల్లెలో ఈబీసీ నేస్తం, కర్నూలులో జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి శంకుస్థాపన

కర్నూలు(సెంట్రల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్నారు. కర్నూలులోని జగన్నాథగట్టుపై రాష్ట్రంలోనే రెండో జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి శంకుస్థాపన చేయనుండగా.. నంద్యాల జిల్లా బనగానపల్లెలో ఈబీసీ నేస్తం లబ్ధిదారులకు నగదును బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయం అధికారిక ప్రకటన జారీ చేసింది.

సీఎం పర్యటన సాగుతుందిలా..

☛ సీఎం వైఎస్ జగన్ గురువారం ఉదయం 8.30 గంటలకు తాడేపల్లె క్యాంపు కార్యాలయం నుంచి బయలు దేరి 8.50 గంటలకు గన్నవరం విమానాశ్రమం చేరుకుంటారు.

☛ 9.50 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయం చేరుకుకొని 10 గంటలకు కర్నూలులో ఏర్పాటు చేయనున్న జాతీయ విశ్వ విద్యాలయానికి హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్తారు.

☛ 10.15 గంటలకు న్యాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసే ప్రాంతానికి చేరుకుంటారు. 10.15 నుంచి 10.20 గంటల వరకు అక్కడ ప్రజాప్రతినిధులతో మాట్లాడుతారు.

☛ 10.20 నుంచి 10.35 గంటల మధ్య జాతీయ న్యాయవిశ్వ విద్యాలయానికి శంకుస్థాపన చేస్తారు.

☛ 10.35 నుంచి 10.55 గంటల వరకు అక్కడే ప్రజాప్రతినిధులు, న్యాయ అధికారులతో మాట్లాడుతారు.

☛ 11.05 గంటలకు తిరిగి హెలిప్యాడ్ చేరుకొని 11.25 గంటల వరకు ప్రజాప్రతినిధులతో మాట్లాడుతారు.

☛ 11.25 గంటలకు హెలికాప్టర్‌లో బనగానపల్లె కు బయలుదేరి వెళ్తారు. 11.35 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారు. 11.35 నుంచి 11.40 గంటలకు సభావేదికను చేరుకొని ఈబీసీ నేస్తం ఫొటో గ్యాలరీని ప్రారంభిస్తారు.

☛ 11.40 నుంచి 11.45 గంటల వరకు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి, జ్యోతి ప్రజ్వలన చేస్తారు.

☛ 11.45 నుంచి 1.15 గంటలకు ఈబీసీ నేస్తం ప్రారంభోత్సవం, సీఎం ప్రసంగం ఉంటుంది.

☛ 1.20 గంటలకు హెలిప్యాడ్ చేరుకొని 2.20 గంటల వరకు స్థానిక పార్టీ నాయకులతో మాట్లాడుతారు.

☛ 2.25 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 2.35 గంటలకు ఓర్వకల్ ఎయిర్ పోర్టుకు.. 2.45 గంటలకు విమానంలో గన్నవరం బయలుదేరుతారు.

క్లుప్తంగా

ఆర్‌యూ పీజీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

కర్నూలు కల్చరల్: రాయలసీమ విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆర్‌యూతో పాటు నందికొట్కూరు, నంద్యా ల, ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఆదోని జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 549 మంది విద్యార్థులకు 507 మంది హాజరయ్యారని, 42 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వెంకటేశ్వర్లు తెలిపారు.

వడదెబ్బకు వలస కూలి మృతి


ఉసేన్‌సాబ్ (ఫైల్)

కౌతాళం: మండల కేంద్రానికి చెందిన వలస కూలీ కంబలదిన్నె ఉసేన్ సాబ్ (54) మంగళవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపి న వివరాలు.. 40 రోజు ల క్రితం బతుకు తెరువు కోసం భార్యాపిల్లలతో గుంటూరుకు వలస వెళ్లాడు. అక్కడ మంగళవారం పని చేస్తుండగా ఎండవేడిమి తట్టుకోలేక కుప్పకూలాడు. తోటి కూలీలు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఉసేన్‌సాబ్‌కు భార్య ఉసేన్‌బీ, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

నర్సింగ్ ఉద్యోగ అవకాశాలు

నంద్యాల(న్యూటౌన్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నవీస్ హెచ్‌ఆర్ ఆధ్వర్యంలో ఏఎన్‌ఎం, జీఎన్‌ఎం, బీఎస్సీ నర్సింగ్ చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పీవీ ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జపానీస్ బాష, ఎన్‌ఎస్ ఎన్-4, ఎన్-3 స్థాయిలో నేర్పించి జ పాన్ దేశంలో నర్సులుగా ఉద్యోగ అవకాశం కల్పించడం జరు గుతుం దన్నారు. 32 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. శిక్షణ కాలం నవీస్ హెచ్‌ఆర్ బెంగుళూరులో ఆరునెలల పాటు శిక్షణ జరుగుతుందన్నారు. శిక్షణ ఫీ జు రూ.3 లక్షలుగా నిర్దేశించారని, పాక్షిక శిక్షణ రుసుం రూ. 50వేలు కాగా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ రూ.25 వేలు చెల్లిస్తుందన్నారు. మిగిలిన రూ.25 వేలు అభ్యర్థులే చెల్లించాలన్నారు. మిగిలిన రూ.2.50 లక్షలు మూడు విడతలుగా అభ్యర్థి చెల్లించాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జపాన్ దే శంలో ఉద్యోగ అవకాశం కల్పించడానికి అన్ని సదుపాయాలు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నవీస్ హెచ్‌ఆర్ కల్పిస్తుందన్నా రు. ఉద్యోగం పొందిన అభ్యర్థి జీతం రూ.1.10 లక్షలు నుంచి రూ.1.40లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి క లిగిన వారు వెబ్‌సైట్ https:// www. apssdc. in// home/ online program registration వివరాలు నమోదు చేసుకోవాలని తె లిపారు. వివరాలకు 8498070087ను సంప్రదించాలన్నారు.

683 మంది గైర్హాజరు

నంద్యాల(న్యూటౌన్): జిల్లాలో ఇంటర్ మీడియెట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు మంగళవారం 52 పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి. ఫిజిక్స్ పేపర్-1, ఎకనామిక్స్ పేపర్-1 పరీక్షలకు 13,888 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 13,505 మంది హాజరయ్యారు. 683 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వహణను డీవీఈఓ సునీతతో పాటు మూడు టీంలు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రెండు సిట్టింగ్ స్క్వాడ్‌లు పర్యవేక్షించాయి.

ప్రతి శనివారం చేనేత వస్త్రాలు ధరించాల్సిందే

కర్నూలు(అగ్రికల్చర్): చేనేత పరిశ్రమ అభివృద్ధి, చేనేతకారుల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు వారంలో ఒక రోజు విధిగా చేనేత వస్త్రాలను ధరించేలా చర్యలు తీసుకుంది. ఈ మేరకు కలెక్టర్ జి.సృజన వారాంతంలో అంటే శనివారం ఉద్యోగులందరు చేనేత వస్త్రాలు ధరించేలా చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఆప్కో ప్రత్యేక ఆఫర్ ఇస్తోంది. గజిటెడ్ అధికారులకు రూ.50 వేలు, నాన్ గజిటెడ్ అధికారులకు రూ.25 వేలు వరకు అప్పుపై చేనేత వస్త్రాలు ఇస్తోంది. ముందుగా చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి, ఎలాంటి వడ్డీ లేకుండా ఐదు వాయిదాల్లో చెల్లించే వీలు కల్పించారు.

పావనం..పట్టాభిషేకం

- వైభవంగా బంగారు పాదుకల అభిషేకం
- ఆకట్టుకున్న బంగారు రథోత్సవం


రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి హారతులు పడుతున్న స్వామిజీ


అశేష భక్తజనం మధ్య సాగుతున్న రథయాత్ర

మంత్రాలయం: వేద మంత్రోచ్చారణలు.. భక్తి కీర్తనలు.. మంగళవాయిద్యాలు.. అశేష భక్తజనుల మధ్య శ్రీరాఘవేంద్రస్వామి గురు భక్తి వైభవోత్సవాలు కనుల పండవగా సాగాయి. మంగళవారం శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆశీస్సులతో రాఘవేంద్రుల పాదుక పట్టాభిషేకం గావించారు. బంగారు సింహాసనంపై పాదుకలను కొలువుంచి ముత్యాలు, బంగారు నాణేలు, పుష్పాలతో ప్రత్యేక అభిషేకం చేపట్టారు. రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని బంగారు కవచాలతో అలంకరణలు గావించి పీఠాధిపతి హారతులు పట్టారు. అనంతరం రాఘవేంద్రస్వామి బంగారు పాదుకలను బంగారు రథంపై కొలువుంచి అశేష భక్తజనం మధ్య రథ యాత్ర నిర్వహించారు. వైభవోత్సవాల ఘట్టాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ప్రముఖులకు అవార్డుల ప్రదానం

ఉత్సవాలను పురస్కరించుకుని పలువురు ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేశారు. మంగళవారం రాత్రి యోగీంద్ర మంటపంలో హిందూ మత చారిటబుల్ ఎండోమెంట్ శాఖ కమిషనర్ బసవరాజేంద్ర (ఐఏఎస్), జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, కర్ణాటక డిప్యూటీ కార్యదర్శి నాగరాజు, ప్రముఖ ఫొటోగ్రాఫర్ ఆస్త్రో మోహన్, సామాజిక సేవా కార్యకర్త రవికుమార్ దేవరాయసముద్ర, అడ్వకేట్ ఫణి రాజ్ కశ్యప్‌కు పీఠాధిపతి అవార్డులు అందజేశారు. కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకలో మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు శ్రీనివాసరావు, వెంకటేష్‌జోష, శ్రీపతి ఆచార్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల నెరవేరబోతోంది


బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, బుట్టా రేణుక

- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి
- బుట్టా రేణుకతో కలిసి హంద్రీనదిపై రూ.43.80కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ

గోనెగండ్ల: దేవనకొండ, గోనెగండ్ల మండలాల ప్రజల దశాబ్దాల బ్రిడ్జి కల నెరవేరబోతోందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గంజిహళ్లిలో హంద్రీనది వద్ద రూ.43.80 కోట్లతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పనులకు వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుకతో కలిసి ఆయన మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోనెగండ్ల, దేవనకొండ మండలాల ప్రజలు ఎమ్మిగనూరుకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చేదన్నారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గంజిహళ్లి హంద్రీ నదిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.43.80 కోట్ల నిధులు మంజూరు చేయించానన్నారు. ఇన్నాళ్లకు హంద్రీ నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే దేవనకొండ మండలంలోని గ్రామాల రైతులు పంట ఉత్పత్తులను గంజిహళ్లి మీదుగా ఎమ్మిగనూరు మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు సులువుగా ఉంటుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు వేస్తున్నామన్నారు. ఇంత మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలన్నారు.

సీఎంకు, ఎమ్మెల్యేకు రుణపడి ఉండాలి

గ్రామాలను అనుసంధానం చేసే దిశగా హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి, ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉండాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక అన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి, ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానన్నారు. నీటిపారుదల శాఖ ఈఈ శైలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లోపించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీఈలు లక్ష్మణ కుమార్, విజయ్‌కుమార్, ఏఈలు మహమ్మద్ ఆలీ, రవి, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండల కన్వీనర్లు బీఆర్ బసిరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ గంజల్ల తిరుమల రెడ్డి, సర్పంచులు రాముడు, బజారి, అరుణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు బుట్టా నీలకంఠ, బందెనవాజ్, మన్సూర్, వెంకట్రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, మహేష్ రెడ్డి, మణిక్య రెడ్డి, కంట్రాక్టర్ అమరేశప్ప, పూల బాషా పాల్గొన్నారు.

అహోబిలేశుడి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి

ఆళ్లగడ్డ: ఈనెల 14 నుంచి 26వ తేదీ వరకు జరగనున్న అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని నంద్యాల ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి అధికారులకు సూచించారు. అహోబిలం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ సమావేశ మందిరంలో మంగళవారం చేసిన దేవస్థాన నిర్వాహకులతో సమావేశం అయ్యారు. అహోబిలం మఠం జీపీఏ సంపత్, ప్రత్యేకాధికారి శివప్రసాద్, రూరల్ సీఐ హనుమంత నాయక్, ఎస్‌ఐ నరసింహులు, తహసీల్దార్ నజీర్‌హుస్సేన్, ఎంపీడీఓ రమణారెడ్డి, గ్రామ నాయకులు నాసారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ, అటవీ, వైద్యారోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఎగువ, దిగువ అహోబిలాలతో పాటు నవనారసింహ క్షేత్రాల పరిధిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

- 12 రోజులపాటు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు వేలాది మంది భక్తులు వస్తుంటారు. వారికి నీటి వసతి, నీడ, భోజన వసతి ఏర్పాటు చేయాలి
- భక్తులు సేద తీరేందుకు చలువ పందిళ్లు వేయాలి
- ప్రధానాలయం, భోజనశాలలు, పార్కింగ్, మరుగుదొడ్లు వెళ్లడానికి ప్రత్యేక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలి
- ఎగువ, దిగువ ఆలయాల పరిసర ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానం చేసేందుకు నీటి సౌకర్యం, దుస్తులు మార్చుకునేందుకు షెడ్లు, అత్యవసర సమయంలో వైద్య సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి
- బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన ఘట్టాలు స్వామివారి కల్యాణం, రథోత్సవం, గరుడోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి సుమారు లక్ష మంది భక్తులు వస్తుంటారు. ఈ మూడు రోజులు పోలీసుల సహకారంతో ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.
- భక్తులు ప్లాస్టిక్ బాటిళ్లు, సంచులు తీసుకురాకుండా, అన్నదాన సత్రాల సమీపంలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలలి.

ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకట రమణ

నంద్యాల టౌన్: ప్రజారోగ్యం పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ అన్నారు. జాతీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సూపర్ వైజర్లతో స్థానిక మాతా శిశు సంరక్షణ బ్లాక్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ హెచ్‌ఎంఐఎస్ పోర్టల్, సీఎస్‌ఎస్‌ఎం పోర్టల్, ఆర్ సీహెచ్ పోర్టల్లో నమోదు చేసిన వివరాలను సమీక్షించారు. ప్రతి గర్భిణి, బాలింత, చిన్న పిల్లల వివరాలు పోర్టల్లో కచ్చితముగా నమోదు చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వెంటనే చికిత్స అందించాలని, క్షయ ముక్త భారత్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పాటశాలలు, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను స్క్రీనింగ్ చేసి ఆరోగ్యం పట్ల వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, క్యాంప్‌లో వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కాంతారావు నాయక్, ఆర్బీ ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ జగదీశ్ చంద్ర రెడ్డి, ఎఫ్‌డీఎస్ నోడల్ అధికారిసుజాత, ఎస్‌వో నజ్మీం సూపర్‌వైజర్ లు పాల్గొన్నారు.

‘పీఎం సు - రాజ్’ విజయవంతం చేద్దాం

- జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసకుమార్


మాట్లాడుతున్న నోడల్ అధికారి శ్రీనివాసకుమార్

కర్నూలు(అర్బన్): భారత ప్రభుత్వ సామాజిక సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 13న సాయంత్రం 4 గంటలకు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ హాల్‌లో నిర్వహించున్న ప్రధానమంత్రి సు-రాజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జిల్లా నోడల్ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎస్ శ్రీనివాసకుమార్ కోరారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎన్‌ఎస్‌ఎఫ్‌డీసీ, ఎన్‌ఎస్‌కేఎఫ్‌డీసీ, ఎన్‌బీసీఎఫ్‌డీసీ, స్త్రీ నిధి తదితర రుణ పథకాల లబ్ధిదారులతో వర్చువల్ విధానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖాముఖి మాట్లాడతారన్నారు. నమస్తే పథకంలో భాగంగా సఫాయి కర్మచారులకు వ్యక్తిగత భద్రత కిట్లను (పీపీఈ కిట్లు), ఆయుష్మాన్ కార్డులను పంపిణీ చేయనున్నారన్నారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జే రంగలక్ష్మిదేవి, ఎల్‌డీఎం రామచంద్రరావు, బీసీ కార్పొరేషన్ ఏఈఓ జాకీర్‌హుసేన్, ఎస్సీ కార్పొరేషన్ ఈఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

స్థానిక ఉత్పత్తుల ప్రోత్సాహమే లక్ష్యం


స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

- ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా
- నంద్యాల రైల్వే స్టేషన్‌లో ‘వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్’ ప్రారంభం

నంద్యాల(సిటీ): దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లలో స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించి వాటిని మార్కెటింగ్ చేస్తూ అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి రైల్వే శాఖ కృషి చేస్తుందని ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక నంద్యాల రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఒక స్టేషన్ ఒక ప్రొడక్ట్ స్టాల్‌ను ఎమ్మెల్సీ ఇసాక్ బాషాతో కలిసి ప్రారంభించారు. ముందుగా దేశ ప్రధాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 127 రైల్వే స్టేషన్లలో 133 ‘వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్’ యూనిట్లను దేశ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా మాట్లాడుతూ నంద్యాల రైల్వే స్టేషన్‌ను మరింతగా అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అంతే కాకుండా స్థానికంగా తయారు చేయబడిన ఉత్పత్తులకు దేశవాలీ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. స్థానికంగా తయారు చేసే హస్తకళా రూపాలు, చేనేత, సంప్రదాయ వస్త్రాలు, స్థానిక వ్యవసాయ ఉత్పత్తులు (చిరుధాన్యాలు) ఈ స్టాల్స్‌లో లభిస్తాయన్నారు. ఈ విధానం వలన వ్యక్తిగత కళాకారులు, చేతి వృత్తిదారులు, చేనేత, గిరిజన కార్మికులకు వివిధ సూక్ష్మ సంస్థల ద్వారా స్వయం సహాయక బృంద సభ్యులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఇదివరకే నంద్యాల రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీం ద్వారా అభివృద్ధి పనులు వేగంగా జరుగతున్నాయన్నారు. అంతే కాకుండా నూనెపల్లె అండర్ పాస్ బ్రిడ్జ్ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. కార్యక్రమంలో రైల్వే ఏడీఎంఈ (అసిస్టెంట్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్), నోడల్ ఆఫీసర్ రవీంద్రనాథ్, రైల్వే యూజర్స్ కమిటీ జోన్ స్థాయి సభ్యులు జుబైర్ బాష, ఇంచార్జ్ స్టేషన్ మేనేజర్ చంద్రశేఖర్, చీఫ్ క్రూ కంట్రోలర్ రవిప్రకాష్, కమర్షియల్ ఆఫీసర్ షా మహమ్మద్, టెలికాం అధికారి వపన్‌కుమార్, రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్ రంగస్వామి, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, సుబ్బారావు, జవహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం చెరువులో మొసలి


చెరువుకట్టపైకి చేరుకున్న మొసలి

ఆత్మకూరు: వెంకటాపురం గ్రామ సమీపంలోని చెరువులో మొసలి కనిపించడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. చెరువులో నీరు తగ్గడంతో చెరువుకట్టపైకి పలుమార్లు మొసలి వస్తు పోవడాన్ని ప్రజలు గమనించారు. చెరువు సమీపంలో మేతకు వెళ్లే పశువులు మొసలి బారిన పడుతాయోనని పశు కాపరులు భయాందోళనకు గురయ్యారు. మొసలి అదేపనిగా అటూ ఇటు చెరువు కట్టకు రావడంతో ప్రజలు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు మొసలిని పట్టుకొనేందుకు మంగళవారం ఏర్పాట్లు చేశారు. త్వరలోనే మొసలిని పట్టుకుని నదిలో వదిలేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

తేనెమంచు పురుగును నివారించుకోండి

- జిల్లా ఉద్యాన అధికారి రామాంజనేయులు


మామిడి పూతను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి రామాంజనేయులు

కర్నూలు(అగ్రికల్చర్): మామిడిలో తేనెమంచు పురుగు బెడదను నివారించుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి పి.రామాంజనేయులు తెలిపారు. ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలోని మామిడి తోటను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఈ ఏడాది మామిడిలో పూత విస్తారంగా వచ్చిందన్నారు. తేనె మంచు పురుగు కారణంగా పూత మాడిపోయి రాలిపోయే ప్రమాదముందన్నారు. నివారణకు వేప నూనె 5000 పీపీఎం 2 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. తర్వాత ఇమిడాక్లోప్రిడ్ 0.3 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. తీవ్రత ఎక్కువగా ఉంటే 15 రోజుల తర్వాత పిప్రోనిల్ 2 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. కార్బండిజమ్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాలను ప్రజలకు తెలియజేయండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు(సెంట్రల్): మార్పు చేసిన 43 పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఎన్నికల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పోలింగ్ కేంద్రాల మార్పు, ఫారాల పరిష్కారం, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, ఆర్యోశ్రీ కార్డుల పంపిణీ, జర్నలిస్టుల హౌసింగ్ స్కీంపై మండల ప్రత్యేకాధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్పు చేసిన పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రజలకు తెలియజేస్తే ఎన్నికల రోజున ఓటర్లు ఇబ్బంది ఉండదన్నారు. ఫారాలను పరిష్కరించడంలో ఏడు రోజుల గడువు దాటిన దరఖాస్తుల్లో కర్నూలులో 547, ఆదోనిలో 477, పాణ్యంలో 323, కోడుమూరులో 203, ఎమ్మిగనూరులో 131, ఆలూరులో 155, మంత్రాలయంలో 188 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరగా డిస్పోజ్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 3,465 ఇళ్ల పట్టాల డాక్యుమెంట్లను, 9,600 ఆరోగ్యశ్రీ కార్డులను త్వరగా పంపిణీ చేయాలన్నారు.

బేసిక్ వాల్యూ ప్రపోజల్స్ సిద్ధం చేసుకోండి

జర్నలిస్టుల హౌసింగ్ స్కీంకు సంబంధించి అన్ని మండలాల తహసీల్దార్లు, డివిజనల్ అధికారులు ఆయా మండలాలు, నియోజకవర్గాల కేంద్రాల్లో గుర్తించిన భూమి బేసిక్ వాల్యూ ప్రపోజల్స్‌ను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయిలో గార్గేయపురం స్థలానికి సంబంధించి ప్రభుత్వం నుంచి త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ఈలోగా స్థలాల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తహసీల్దార్లు, డివిజనల్ అధికారులను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో జేసీ నారపురెడ్డి మౌర్య, మునిసిపల్ కమిషనరు భార్గవ్‌తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, కర్నూలు, పత్తికొండ ఆర్‌డీఓలు ఎం.శోషరెడ్డి, రామలక్ష్మి, జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి పాల్గొన్నారు.

గీతాంజలి మృతికి కారకులను శిక్షించాలి



నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పగిడ్యాల: గుంటూరు జిల్లా తెనాలికి చెందిన గీతాంజలి ఆత్మహత్యకు కారణమైన టీడీపీ, జనసేన సోషల్ మీడియా గుండాలను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జెడ్పీటీసీ ఇంటి నుంచి బస్టాండు వరకు గీతాంజలి ఫ్లెక్సీతో ర్యాలీ చేపట్టారు.

జిల్లా జైలులో పరీక్ష కేంద్రం

- ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షలు రాయనున్న ఖైదీలు

కర్నూలు సిటీ: ఈనెల 18 నుంచి 27 వరకు నిర్వహించనున్న ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియెట్ పరీక్షలకు జిల్లా జైల్‌లోను సెంటర్ ఏర్పాటు చేశారు. కర్నూలు శివారులోని పంచలింగాల వద్ద ఉన్న జిల్లా జైల్‌లో వివిధ కేసుల్లో రిమాండ్‌లో ఉన్న ఖైదీలు, శిక్ష అనుభవిస్తున్న వారు ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పది, ఇంటర్‌లో ప్రవేశాలు పొందారు. వారి కోసం జిల్లా జైల్‌లోనే స్టడీ సెంటర్ ఏర్పాటు చేసి తరగతులు నిర్వహించారు. ఈనెల 18 నుంచి పరీక్షలు ఉండటంతో కేంద్రంగా జైల్‌లోనే ఓ గదిని ఏర్పాటు చేశారు. పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఈఓ కాగిత శామ్యూల్ తెలిపారు.

యాసిడ్ తాగి మానసిక రోగి మృతి

- నంద్యాల సర్వజన ఆసుపత్రిలో ఘటన


మృతిచెందిన జమాల్‌బాషా

బొమ్మలసత్రం: యాసిడ్ తాగి మానసిక రోగి మృతిచెందిన ఘటన మంగళవారం నంద్యాల జిల్లా సర్వజన ఆసుపత్రిలో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. బండిఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన జమాల్‌బాషా (42), జరీనా దంపతులకు ఇద్దరు కుమారులు. జమాల్‌బాషా కొంతకాలం క్రితం బైక్ ప్రమాదంలో తలకు బలమైన గాయమైంది. అప్పటి నుంచి మానసిక స్థితి కోల్పోయాడు. కుటుంబ సభ్యులు తరచూ నంద్యాల సర్వజన ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఈక్రమంలో ఈనెల 4న జమాల్‌బాషాను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించారు. అతడికి తోడుగా తల్లి సిరాజ్, భార్య ఉంటున్నారు. సోమవారం మధ్యాహ్నం జమాల్ బాషా భార్య పండ్ల రసం తెచ్చేందుకు బయటకు వెళ్లింది. కాసేపటికే జమాల్‌బాషా బాత్‌రూమ్‌కు వెళ్తున్నట్లు తల్లికి చెప్పి వెళ్లాడు. ఎంతసేపటికీ రాకపోవడంతో వెళ్లి చూడగా యాసిడ్ బాటిల్ చేతిలో పట్టుకుని అపస్మారక స్థితిలో పడి ఉండగా వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే జమాల్‌బాషాను ఐసీయూకు తరలించి చికిత్స అందించినా కోలుకోలేక మృతిచెందాడు. ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యంతోనే తన భర్త మృతిచెందాడని మృతుడి భార్య ఆరోపించారు. యాసిడ్‌ను స్టోర్‌రూమ్‌లో కాకుండా మానసిక రోగుల వార్డులో ఉంచి తన భర్త మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేసింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని టూటౌన్ పోలీసులు తెలిపారు.

క్లుప్తంగా

రేపు జాబ్ మేళా

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఈ నెల 14వ తేదీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. వివేకానంద ఆడిటోరియంలో గురువారం ఉదయం 9 గంటలకు జరిగే మేళాలో చెన్నై, బెంగుళూరులోని ఎంఎన్‌సీ కంపెనీ అల్సే టెక్నాలజీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు, ఫైనల్ ఇయర్ విద్యార్థులు అర్హులన్నారు. అభ్యర్థులు విద్యార్హత పత్రాలతో పాటు బయోడేటా, ఆధార్‌కార్డు, ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9989003313 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

శనగపొట్టుతో వెళ్తున్న లారీ దగ్ధం


దగ్ధమవుతున్న లారీ

దొర్నిపాడు: శనగపొట్టు లోడ్‌తో వెళ్తున్న లారీ దగ్ధమైన ఘటన దొర్నిపాడులో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని డబ్ల్యూ కొత్తపల్లె నుంచి కోవెలకుంట్ల మండలం కలుగొట్ల వైపు లారీ బయలుదేరింది. గ్రామ సచివాలయం సమీపంలోకి రాగానే పొగరావడం గమనించిన డ్రైవర్ వెంటనే మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. గాలులు వ్యాపించడంతో పాటుతో పాటు లారీ దగ్ధమైంది. ఆళ్లగడ్డ అగ్నిమాపక స్టేషన్ ఫైర్‌ఆఫీసర్ వీరారెడ్డి, సిబ్బంది నాగరాజు, విశ్వనాథ్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

వీధి వ్యాపారుల కమిటీ ఏర్పాటు


కమిటీ సభ్యులతో కన్వీనర్ విజయభాస్కర్‌రెడ్డి

నంద్యాల(సిటీ): పట్టణంలోని చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేసినట్లు టౌన్ వెండింగ్ కమిటీ కన్వీనర్ మెప్మా సీఎంఎం విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. కమిటీ చైర్మన్‌గా మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, కన్వీనర్‌గా మెప్మా సీఎంఎం విజయభాస్కర్‌రెడ్డి, సభ్యులుగా టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ నరసింహమూర్తి, ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఫుడ్‌సేఫ్టీ ఆఫసర్, బ్యాంక్ మేనేజర్, అడ్వకేట్, ముగ్గురు వీధి వ్యాపారులు సత్యానారాయణ, మదార్‌వలి, ఆకుమల్ల రహీం, అల్ మదద్ ఫౌండేషన్ ప్రతినిధులు సభ్యత్వం కలిగి ఉంటారన్నారు. పట్టణంలోని వీధి వ్యాపారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. మెప్మా కార్యాలయంలో కమిటీ నియమాక పత్రాన్ని కన్వీనర్‌కు అందజేశారు.

వేడుకగా అష్టాదళ పాదపద్మారాధన సేవ



నంద్యాల(వ్యవసాయం): స్థానిక గాంధీచౌక్‌లోని శ్రీకాళికాంబ చంద్రశేఖర దేవస్థానంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే సుప్రభాతసేవ, పంచామృతం, నిమ్మ, వేప రసాలతో అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారిని పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమం, 108 వెండి పుష్పాలతో అష్టాదళ పాదపద్మారాధన సేవ చేశారు. మహా మంగళ హారతులు ఇచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం ఈఓ లక్ష్మీనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అనుమతి రాగానే జొన్నల కొనుగోలు

నంద్యాల: ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో జొన్నలు కొనుగోలుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మార్క్‌ఫెడ్, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ అనుమతి రాగానే మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో 14,850 మెట్రిక్ టన్నుల వరకు మహేంద్ర వెరైటీ సీ–43 జొన్నలు క్వింటా రూ.3,180తో కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు.

ఎన్నికల్లో లబ్ధి పొందడానికే సీఏఏ

నంద్యాల(న్యూటౌన్): ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ పౌరసత్వ సవరణ చట్టం –2019ను తీసుకొచ్చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ విమర్శించారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే కేంద్రం ఈ బిల్లును అమల్లోకి తెచ్చిందన్నారు. ఎన్నాళ్లు కాలయాపన చేసి హడావుడిగా తీసుకుని రావడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. నాయకులు బాబాఫక్రుద్దీన్, పుల్లా నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.


ఉయ్యాలవాడలో..


శిరివెళ్ల: పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు


రుద్రవరంలో..


చాగలమర్రి: వైఎస్సార్ విగ్రహానికి నివాళి

విశ్వసనీయతే వైఎస్సార్‌సీపీ అజెండా

- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు
- వైఎస్సార్ విగ్రహాలకు నివాళులు

నంద్యాల(అర్బన్): విలువలు, విశ్వసనీయతే అజెండాగా వైఎస్సార్‌సీపీ పురుడు పోసుకుందని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా అన్నారు. వైఎస్సార్‌సీపీ 14వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీ ఆవిర్భావ వేడుకలను మంగళవారం నంద్యాల నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నంద్యాల జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేశారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడి పార్టీని అధికారంలోకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు పాంషావలి, గంగిశెట్టి శ్రీధర్, డైరెక్టర్లు చంద్రశేఖర్, సునిత అమృతరాజ్, సోమశేఖర్‌రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్, అనిల్ అమృతరాజ్ పాల్గొన్నారు. పట్టణంలోని గిరినాథ్‌సెంటర్‌లో జేసీఎస్ పట్టణ అధ్యక్షుడు సాయిరాంరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.

ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు

ఆళ్లగడ్డ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఇంట సిరులు కురిపించారని జలవనరుల సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా వెళ్లి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయ సాధనకు వైఎస్సార్‌సీపీ స్థాపించడం జరిగిందని.. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం అందాలని ఆ రంగాలకు పెద్దపీట వేశారని చెప్పారు. మంచి జరిగి ఉంటేనే మరోసారి ఆశీర్వదించాలన్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ జగన్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, భూమా కిషోర్‌రెడ్డి, సింగం వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


నంద్యాలలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా


ఆళ్లగడ్డ: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పథకాలు

ఉయ్యాలవాడ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరాయని జెడ్పీటీసీ సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మీదేవి, పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంత మార్కెట్ ఆవరణలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పోచా రాధాక్రిష్ణారెడ్డి, గజ్జెల క్రిష్ణారెడ్డి, బుడ్డా విష్ణువర్ధన్‌రెడ్డి, లాలమ్మగారి హుసేనయ్య, సర్పంచ్‌లు మేకల ఓబులేస్, దేశం సోమశేఖర్‌రెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- శిరివెళ్ల: వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.అబ్దుల్ సలాం, జిల్లా మైనారిటీ నాయకుడు ముజాపర్ ఉశేని ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ లెంతఈ మహబూబా బాషా, ఉప సర్పంచ్ ఇంతియాజ్, నాయకులు ముల్లా అన్వర్‌బాషా, దొర్నిపాటి రఫీ పాల్గొన్నారు.
- రుద్రవరం: మండలంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ పాణ్యం నాగేష్, నాయకులు హరినారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, మదార్ సాహెబ్, బాలీశ్వర్ రెడ్డి, ఏర్వ క్రిష్ణమూర్తి, నూకల క్రిష్ణమూర్తి, బ్రహ్మం, కేసీ నరసింహ్ములు, గఫూర్‌సాహెబ్, దేవగుడి జాకీర్, రహిమాన్, జయరాముడు, మధు, పామన్న, నంబర్‌వన్ ఉశేన్, రమణ, లింగం బ్రహ్మయ్య, వెంకటసుబ్బయ్య, భాస్కర్ పాల్గొన్నారు.
- చాగలమర్రి: పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చాగలమర్రిలోని పార్టీ కార్యాలయంలో ఎంపీపీ వీరభద్రుడు, వైస్ ఎంపీపీ ముల్లా రఫీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్‌బాషా, ఉప సర్పంచ్ షేక్ మహమ్మద్ సోహెల్ పాల్గొన్నారు.


చాగలమర్రిలో..

అలాగే ముత్యాలపాడులో పార్టీ మండల కార్యదర్శి శేఖురమేష్, గోడిగనూరులో ఎంపీటీసీ సభ్యుడు పత్తి నారాయణ, పెద్దవంగలిలో సర్పంచ్ బంగారు షరీఫ్, చిన్న వంగలిలో ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామగుర్విరెడ్డి, పెద్దబోదనంలో చిన్న నాయుడు, మల్లేవేములలో మల్లారెడ్డి, మద్దూరులో సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జి.గణేష్‌రెడ్డి, నాయకులు వి.షరీఫ్, రఫీ, ముల్లా జాబీర్, కె.అబ్దుల్లా పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం


రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా

నంద్యాల(సిటీ): అభివృద్ధి పనులతో పలు వార్డుల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా అన్నారు. మంగళవారం 43వ వార్డు సలీంనగర్‌లో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, 35వ వార్డు ప్రియాంకనగర్‌లో రూ.20 లక్షలతో సీసీడ్రైన్, రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతున్నామని తెలిపారు. పట్టణాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాషీద్, ఏఈ హిమబిందు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ


ఎస్పీజీ ప్రాంగణంలోని కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ

నంద్యాల(సిటీ): ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎస్పీజీ పాఠశాల, కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 111 నుంచి 124 వరకు ఉన్న పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో తప్పనిసరిగా విద్యుత్, తాగునీరు, ర్యాంపు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈఈ జయభారతరెడ్డి, ఎన్నికల అధికారులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్య సురక్ష.. పేదల ఆరోగ్యానికి రక్ష

చాగలమర్రి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తుందని వైద్యులు తెలిపారు. ముత్యాలపాడు పీహెచ్‌సీ పరిధిలోని పెద్దవంగలి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 332 మందికి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ శివమోహన్ తెలిపారు. వీరిలో ఆరుగురు పిల్లలు, 178 మంది మహిళలు, గర్భిణులు, నలుగురు బాలింతలు, 178 మంది పురుషులు ఉన్నట్లు వెల్లడించారు. 40 మందికి కంటి పరీక్షలు చేశామన్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు దీపిక, అభిజిత్, షేక్ ఇమ్రాన్, సౌజన్య, సర్పంచ్ బంగారు షరీఫ్ పాల్గొన్నారు.


పెద్దవంగలి గ్రామంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

502 మందికి వైద్య సేవలు

శిరివెళ్ల: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 502 మందికి వైద్య సేవలు అందించారు. నంద్యాలకు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లు శ్రీకాంత్, క్రాంతికుమార్, కృష్ణమోహన్‌రెడ్డి వివిధ పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు దివ్య, ముఖేష్, సీహెచ్‌ఓ రాంమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన వృద్ధురాలు మృతి

గడివేముల: మండల పరిధిలోని చిందుకూరు గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు గడ్డిమందు తాగి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్‌ఐ బీటీ వెంకటసుబ్బయ్య మంగళవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పసుల వెంకటేశ్వరమ్మ (51) కొన్ని రోజులుగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడేది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 10న ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగింది. గమనించిన కటుంబసభ్యులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందింది. కుమారుడు శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

మోడల్‌స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

జూపాడుబంగ్లా: స్థానిక మోడల్‌స్కూల్లో ఆరో తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రమేష్ సోమవారం తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరానికి గాను ఈనెల 31తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 21న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో ప్రవేశపరీక్ష ఉంటుందని చెప్పారు. పాఠశాలలో ఏ, బీ సెక్షన్లలో 80సీట్లు ఉండగా వందసీట్ల వరకు చేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు.

నేడు శిరివెళ్లలో గోదాముల ప్రారంభం

శిరివెళ్ల: మండల కేంద్రంలోని శిరివెళ్ల–రుద్రవరం రస్తాలో రూ.2.25 కోట్లతో నిర్మించిన మూడు రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ గోదాములను బుధవారం ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రానాద్‌రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతరం వైఎస్సార్ చేయూత పథకం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు.


వ్యవసాయ గోదాములు

నేడు చేయూత లబ్ధిదారులతో సమావేశం

గోస్పాడు: చేయూత లబ్ధిదారులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నాగఅనసూయ తెలిపారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారని, నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. గోస్పాడు మండల పరిధిలో 2,200 మంది చేయూత లబ్ధిదారులు ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏటా ఒక్కొక్కరికి రూ.18,500 అందజేస్తోందని తెలిపారు. మండల పరిధిలోని 12 సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులు సమావేశానికి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

చేయూత చెక్కుల పంపిణీ

నంద్యాల(సిటీ): నంద్యాల నియోజకవర్గ స్థాయి చేయూత 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ టౌన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇదేం రాజకీయం!

నంద్యాల(అర్బన్): నంద్యాల నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీలో టీడీపీ నాయకుల చేరికలు ఊపందుకున్నాయి. మరోవైపు టీడీపీలో చేరేందుకు నాయకులు, కార్యకర్తలు ఎవరూ ముందుకు రాకపోవడంతో టీడీపీ సానుభూతి పరులనే టీడీపీలో చేర్చుకుంటూ ఆ పార్టీ నాయకులు ఆర్భాటపు ప్రచారాలు చేస్తున్నారని నంద్యాల మండలం చాపిరేవుల సర్పంచ్ బోయరేవుల దేవి విమర్శించారు. ఈ నెల 10వ తేదీ గ్రామంలో నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలు గతంలో టీడీపీలో ఉన్నవారేనన్నారు. స్థానికులు అవాక్కు అవుతున్నారని, ఇదేమి రాజకీయమో అర్థం కావడం లేదన్నారు.

మత రాజకీయాలు హానికరం

నంద్యాల(అర్బన్): మత రాజకీయాలు సమాజానికి మంచిది కాదని.. దేశంలో మతపరమైన విభజన సృష్టించే సీఏఏను అమలు చేస్తామంటున్న బీజేపీతో పొత్తుపెట్టుకున్న టీడీపీ, జనసేన పార్టీలకు ముస్లిం మైనార్టీలు మద్దతు ఇవ్వవద్దని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి యూనిస్ అన్నారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని నిషేధించాలంటూ గతంలో ముస్లిం సంఘాలు ధర్నాలు, రాస్తారోకోలు చేశాయని గుర్తు చేశారు. బీజేపీతో పొత్తుపెట్టుకున్న టీడీపీకి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీకి తాకట్టుపెట్టారని, జనసేన నేత పవన్‌కల్యాణ్ బీజేపీకి తొత్తుగా మారారని విమర్శించారు.

నేడు ఎమ్మెల్యే రాక

రుద్రవరం: మండల కేంద్రం రుద్రవరానికి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి బుధవారం రానున్నారని ఎంపీడీఓ రామచంద్ర మంగళవారం తెలిపారు. మండలంలో చేయూత పథకంలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలు 2546 మందికి మెగా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేస్తారని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పశుగ్రాసం దగ్ధం

పాములపాడు: స్థానిక పెద్దబావి కాలనీలో రైతు ఆరె సుబ్బారావుకు చెందిన గడ్డి వామికి మంగళవారం ప్రమాద వశాత్తు నిప్పంటుకుంది. గమనించిన రైతులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో పక్కనున్న గడ్డి వాములకు అగ్ని ప్రమాదం తప్పింది. ప్రమాదంలో దాదాపు లక్ష రూపాయల మేర ఆస్తినష్టం సంభవించినట్లు రైతు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో భూమా కిశోర్‌రెడ్డి

దొర్నిపాడు: మండలంలోని అర్జునాపురం గ్రామంలో పలువురు బీజేపీ నాయకులు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి వారిని ఆహ్వానించారు. గుంతపాటి నర్సిరెడ్డి, సాంబశివారెడ్డి, కొక్కు లక్ష్మీరెడ్డి, ఇసుకపల్లె గజ్జిన్నతో పాటు మరో 30 కుటుంబాలు ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు శీలం పార్వతీ, నాయకులు ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నేత భూమా కిశోర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆర్.పాంపల్లె గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పోతం గోపాల్‌రెడ్డి, పురుషోత్తమరెడ్డి, క్రిష్ణారెడ్డి, కొండారెడ్డి, కపురం బ్రహ్మానందరెడ్డి, గాలిరామిరెడ్డితో పాటు 10 కుటుంబాలు భూమా కిశోర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు కపురం శ్రీనివాసరెడ్డి, హరివరం సింగిల్‌విండో అధ్యక్షుడు పల్లె మహేశ్వరరెడ్డి, పుట్టాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ అంబటి మహేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ ఆవుల రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీలో చేరిన బీజేపీ నేతలు

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- ఎందరు కలిసొచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరు
- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- ఆత్మకూరు, బండిఆత్మకూరు మండలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

మహానంది: ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మి మోసపోవద్దని ఏపీ శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండలంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పలు అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించారు. బి.కోడూరు, కడమలకాల్వ, ఈర్నపాడు, బండిఆత్మకూరు, జి.లింగాపురం, పెద్దదేవలాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, సొసైటీ గోడౌన్లను ప్రారంభించారు. కడమలకాల్వలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు అసత్య ఆరోపణలు చేస్తుండటం సిగ్గుచేటన్నారు. అబద్ధాలను పదేపదే చెబితే నిజాలవుతాయన్న భ్రమలో ఉన్నారన్నారు. ఎన్ని పార్టీలు, ఎంత మంది నేతలు కలిసొచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపడం ఎవరితరం కాదని స్పష్టం చేశారు. శ్రీశైలం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక నాయకులపై సోషల్‌మీడియా వేదికగా లేనిపోని ఆరోపణలు చేస్తుండటం సిగ్గుచేటన్నారు.


కడమలకాల్వలో పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

టీడీపీకి షాక్.. వైఎస్సార్‌సీపీలోకి 70 కుటుంబాలు

బండిఆత్మకూరు మండలంలో టీడీపీకి షాక్ తగిలింది. బండిఆత్మకూరు మండలం కడమలకాల్వ గ్రామంలో 70 కుటుంబాల వారు వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గతంలో పార్టీని వీడి టీడీపీలో చేరిన వారు తిరిగి సొంతగూటికి వచ్చారు. వారందరికీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, వైస్ ఎంపీపీ ముంతల మధురాణి, సర్పంచ్ సంధ్య, ఉప సర్పంచ్ అవుటాల నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ అర్జున్, నాయకులు జమాల్, దీప్‌కాంత్‌రెడ్డి, బూరుగ శివలింగం, బాబురెడ్డి, శ్రీరామ్‌రెడ్డి పాల్గొన్నారు.